యోగి వేమనకు ఘన నివాళి

నివాళులర్పిస్తున్న రెడ్డి సంఘం నేతలు

చర్లపల్లి, జనవరి 19: చర్లపల్లి డివిజన్ చక్రీపురంలో రెడ్డి సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో విశ్వకవి యోగి వేమన జయంతి సందర్భంగా కుషాయిగూడ రెడ్డి సంక్షేమ సంఘం నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రెడ్డి సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి మొగిలి రాఘవరెడ్డి, ఉపాధ్యక్షులు వెంకట నర్సింహ్మారెడ్డి, సంయుక్త కార్యదర్శి సురేశ్‌రెడ్డి, సలహాదారులు బొలంపల్లి రామచంద్రారెడ్డి, వెంకట్‌రెడ్డి, వేణుగోపాల్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సత్తిరెడ్డి, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కబ్జా నుంచి ప్రభుత్వ భూమిని కాపాడాలి

శామీర్‌పేట, జనవరి 19: అలియాబాద్ రెవెన్యూ సర్వే నెంబర్ 509/1లోని 12 ఎకరాల ప్రభుత్వ భూమి కబ్జా నుంచి విడిపించాలని అలియాబాద్ మాజీ ఎంపీటీసీ సగ్గు శ్రీనివాస్‌యాదవ్ కోరారు. ఈ మేరకు ఆదివారం సీఎం రేవంత్‌రెడ్డిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కబ్జా విషయంపై ఇప్పటికే మండల, జిల్లా స్థాయిలో ఫిర్యాదులు చేసినా పట్టించుకోలేదన్నారు.

నాచారంలో 'లక్ష డప్పుల' ర్యాలీ

డప్పులతో మద్దతుగా వెళ్తున్న మాదిగ సంఘం నేతలు

ఉప్పల్, జనవరి 19: నాచారం మాదిగ సంఘం ఆధ్వర్యంలో మాదిగల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ లక్ష డప్పుల కార్యక్రమానికి మద్దతుగా నాచారం నుంచి వంద డప్పుల కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా నాచారంలో ఆదివారం డప్పులతో ర్యాలీ చేపట్టారు. వర్గీకరణ అమలు చేసేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు మాదిగ సంఘం నేతలు పాల్గొన్నారు.

బంగారు మైసమ్మకు ముక్కు పుడక బహూకరణ

కీసర, జనవరి 19: కీసరలోని శ్రీ బంగారుమైసమ్మ అమ్మవారికి ఆదివారం కీసరకు చెందిన సీతామహేందర్‌యాదవ్ ఆలయ కమిటీ చైర్మన్ యాదగిరి, ప్రధాన కార్యదర్శి సత్యనారాయణతో కసి ముక్కు పుడకను సమర్పించారు.

బీఆర్ఎస్ హయాంలోనే దమ్మాయిగూడ అభివృద్ధి



దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

- గతంలోనే కోట్ల రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేశాం..
- మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 19: బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో దమ్మాయిగూడ మున్సిపాలిటీ అభివృద్ధికి కోట్ల రూపాయలు కేటాయించిందని మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి పేర్కొన్నారు. దమ్మాయిగూడ మున్సిపాలిటీలో ఆదివారం రూ. 2 కోట్ల 40 లక్షల మున్సిపల్ నిధులతో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత సంవత్సర కాలంగా మున్సిపల్ నిధులతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని, వెనుక బడిన కాలనీలకు ప్రభుత్వం నిధులు కేటాయించాలని అన్నారు. మున్సిపాలిటీ పరిధిలో 2వ వార్డులో రూ. 75 లక్షలతో కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి,4వ వార్డులో రూ.70 లక్షలతో సీసీ రోడ్లు, భూగర్భ మురికి కాలువ పనులు, 8వ వార్డులో రూ.28 లక్షలతో సీసీ రోడ్లు, భూగర్భ మురికి కాలువ పనులు,13వ వార్డు రూ.25 లక్షలతో సీసీ రోడ్లు, 14వ వార్డులో 30 లక్షలతో సీసీ రోడ్లు,17వ వార్డులో రూ.13.50 లక్షలతో సీసీ రోడ్లకు మల్లారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో చైరపర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్‌గౌడ్, కమిషనర్ ఎ.నాగమణి, డీఈఈ బాల మురళి, కౌన్సిలర్లు నానునాయక్, వెంకటేష్, స్వప్న హరిగౌడ్, రమేశ్‌గౌడ్, మానిక నరహరిరెడ్డి, శ్రీహరిగౌడ్, బీఆర్ఎస్ అధ్యక్షులు తిరుపతి రెడ్డి, ప్రధానకార్యదర్శి హరిగౌడ్, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి: ఎమ్మెల్యే

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారి

ఉప్పల్, జనవరి 19: కాలనీల సమగ్రాభివృద్ధికి సహకారం అందిస్తామని ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. నాచారం డివిజన్‌లోని భవానీనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సమావేశం ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎమ్మెల్యే మాట్లాడుతూ కాలనీలోని సమస్యలను గుర్తించామని, త్వరలోనే వాటికి పరిష్కార చర్యలు చేపడతామన్నారు. డ్రైనేజీ, రోడ్లు, తదితర సమస్యలపై ప్రత్యేక దృష్టిసారిస్తామని చెప్పారు. కాలనీవాసులు సమస్యలను తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషిచేస్తామని చెప్పారు. అభివృద్ధి, సంక్షేమంలో కాలనీ సంక్షే మ సంఘాలు భాగస్వాములుగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు సాయిజెన్ శేఖర్, కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రాగిరి మోహన్‌రెడ్డి, కంచర్ల మధుసూదన్‌రెడ్డి, హరినాథ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

క్షత్రియ సమాజ్ సంఘం అభివృద్ధికి కృషి

కాప్రా: క్షత్రియ సమాజ్ సంఘం అభివృద్ధికి , వారి సమస్యల పరిష్కారానికికృషిచేస్తానని ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి అన్నారు. ఆదివారం కాప్రాలో బవసర్ క్షత్రియ సమాజ్ హైదరాబాద్ (నార్త్)ఆధ్వర్యంలో కాప్రాలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో ఏబీఆర్ఎస్ నాయకులు నవీన్ గౌడ్, క్షత్రియ సమాజ్ రాష్ట్ర అధ్యక్షులు ఉమేష్, కాప్రాస ర్కిల్ అధ్యక్షులు కిశోర్, జాయింట్ సెక్రెటర్ విజయ్, మహిళా అధ్యక్షురాలు విజయలక్ష్మి, శ్రీనివాస్ రావు తదితరులు పాల్గొన్నారు.

చిలుకానగర్‌లో గార్వి షరీఫ్

ఉప్పల్, జనవరి 19: చిలుకానగర్‌లో ఎండి.మహమూద్, చిలుకానగర్ మైనార్టీ బ్రదర్స్ ఆధ్వర్యంలో జష్న ఈ గార్వి షరీఫ్ ఉత్సవాలు ఆదివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్‌పార్టీ రాష్ట్ర నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్ హాజరైనారు. ఈసందర్భంగా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నేతలు కొండల్ రెడ్డి, జగన్, బాలేందర్, శ్యామ్, షఫీ, హనీఫ్, గౌస్, బాబా, పాల్గొన్నారు.

ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లింలు

స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సాయం

కీసర, జనవరి 19: కీసరకు చెందిన మొరుగు నవీన్‌కుమార్ ఇటీవల మృతిచెందాడు. నవీన్‌కుమార్‌కు భార్య, 7 నెలల బాబు ఉన్నాడు. తన పదో తరగతికి చెందిన స్నేహితులు ఆదివారం వారి కుటుంబాన్ని పరామర్శించి స్నేహితుడి కుమారుడి చదువు కోసం తన పేరు మీద ఫిక్స్‌డ్ డిపాజిట్ కోసం రూ.65వేల అందజేశారు.

నవీన్‌కుమార్ కుటుంబానికి ఆర్థిక సాయం చేసిన స్నేహితులు

న్యాయం జరిగే వరకు పోరాటం

పోచారం,జనవరి19: పోచారం మున్సిపాలిటీ నారపల్లిలోని ఏకశిల ప్లాట్ల ఓనర్లకు న్యాయం జరిగే వరకు పోరాటం కొనసాగిస్తామని ఘట్‌కేసర్ మాజీ ఎంపీపి ఏనుగు సుదర్శన్ రెడ్డి అన్నారు. ప్లాట్ ఓనర్ల అధ్యక్షుడు శివారెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. కొంత మంది రియల్ ఎస్టేట్ వ్యాపారులు అక్రమంగా ఏకశిల వెంచర్ ప్లాట్ల పై పెత్తనం చెలాయించాలని చూస్తున్నారని అన్నారు. మరికొందరు ఈ వెంచర్ ప్లాట్లపై కన్నెసి అక్రమించాలని నిర్ణయించుకున్నారని,వారి ఆటలు సాగవని, ఏకశిల వెంచర్‌లో ప్లాట్ల కొనుగోలు దారులు మొత్తం పేద కుటుంబాలకు చెందిన వారని ఎంపీపీ వాపోయారు.పేదల పక్షానపోరాటం చేసి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామని పేర్కొన్నారు.కార్యక్రమంలో అసోసియేషన్ ప్రతినిధులు మాణిక్యాలరావు,రవి,శ్రీనివాస చారి, సుభాష్ చంద్రబోస్,ముత్తారెడ్డి, వెంకటేశ్ నాయక్, రమణారెడ్డి,సోమ్లానాయక్, బాల్‌రాజ్,ధర్మేందర్,గోవర్ధన్‌రావు,ప్లాట్ల ఓనర్లు పాల్గొన్నారు.

శ్మశానవాటికల్లో మౌలిక వసతులు కల్పిస్తాం

ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

మల్కాజిగిరి, జనవరి 19: శ్మశానవాటికల్లో మౌలిక వసతులు కల్పిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి అన్నారు. ఆదివారం బోయిన్‌పల్లిలోని క్యాంప్ కార్యాలయంలో నేరేడ్‌మెట్ డివిజన్ యాప్రాల్‌లోని శ్మశానవాటికలో మౌలిక వసతులు కల్పించాలని ఆదివారం ఎమ్మెల్యేకు నాయకుల వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని అన్ని శ్మశానవాటికలను అధికారులతో సర్వే చేయిస్తామన్నారు. అధికారుల సర్వే నివేదిక ప్రకారం అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని ప్రభుత్వానికి నివేదికలు పంపిస్తామని అన్నారు. నిధులు మంజూరైన వెంటనే అభివృద్ధిపనులు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో రామ్‌చందర్, సూర్యకుమార్, బాబు, రమేష్, కృష్ణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

చెత్త రహిత కాలనీలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేయాలి

పాత వస్తువులను సేకరిస్తున్న శానిటేషన్ విభాగం సిబ్బంది

కాప్రా, జనవరి 19: కాప్రాసర్కిల్‌లో శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో చేపట్టే ప్రత్యేక స్వచ్ఛ సర్వేక్షణ్ కార్యక్రమాలను విజయవంతం చేయాలని సర్కిల్‌డిప్యూటీకమిషనర్ డి.జగన్ కోరారు. ఆదివారం కాప్రాడివిజన్ పరిధిలోని సాయిబాబా ఆఫీసర్స్‌కాలనీ, లేక్ వ్యూ కాలనీ, మాధవపురి, భాస్కర్‌రావునగర్ కాలనీల్లో జీహెచ్ఎంసీ కాప్రాసర్కిల్ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో స్వచ్ఛ సర్వేక్షణ్‌పై అవగాహన నిర్వహించారు.

ఈ సందర్భంగా కాలనీల్లోని నివాసాల నుంచి నిరుపయోగంగా ఉండే పాతవస్తువులను శానిటేషన్ విభాగం సిబ్బంది సేకరించారు. అనంతరం సాయిబాబా ఆఫీసర్స్ కాలనీ సాయిబాబా మందిరం ఆవరణలో కాలనీల ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశంలో శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్ మాట్లాడుతూ కాప్రాసర్కిల్ డీసీ జగన్ ఆదేశాలతో జీహెచ్ఎంసీ శానిటేషన్ విభాగం ఆధ్వర్యంలో త్రిపుల్‌ఆర్ (రెడ్యూస్, రియూజ్, రిసైకిల్)కార్యక్రమం కింద చేపడుతున్నామనీ, ఈ ప్రత్యేక శానిటేషన్ కార్యక్రమాలకు కాలనీవాసులు సహకరించాలని, కాలనీలను చెత్తరహితంగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో శానిటేషన్ సూపర్‌వైజర్ సుదర్శన్, ఎస్ఎఫ్ఏలు సంజీ వ, వసంత, అంజలి, కాలనీల ప్రతినిధులు మనోజ్ఞరెడ్డి, మీనా రవీంద్రన్, చంద్రశేఖర్, జ్యోతి, శ్రీనివాస్, డాక్టర్ రూప తదితరులు పాల్గొన్నారు.

పలు కాలనీల కమిటీల నియామకం

మేడ్చల్ కలెక్టరేట్, జనవరి 19: నాగారం మున్సిపాలిటీ 16వ వార్డులోని రాజ్‌సుఖ్‌నగర్, అన్నపూర్ణ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా జె.దాసు నియమితులయ్యారు. రాజ్‌సుఖ్‌నగర్ కమ్యూనిటీ హాల్‌లో ఆదివారం నూతన కమిటీ ఎన్నికలను నిర్వహించగా, దాసు ప్యానల్ ఎన్నికల్లో విజయం సాధించింది. ఉపాధ్యక్షులుగా ఎస్. శ్వేత మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా ఎం.వేణుగోపాల్, ముఖ్య కార్యదర్శిగా బుజ్జి బాబు, కోశాధికారిగా స్వాతి, కార్య వర్గ సభ్యులుగా రమాదేవి, మాదవరావులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల అధికారులు వేంకటేశ్వర్లు, వేదవతి,కాలనీల నేతలు, కాలనీల వాసులు తదితరులు పాల్గొన్నారు.

బడి బయట పిల్లలపై ప్రత్యేక డ్రైవ్

ఇటుక బట్టీల్లో స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్న విద్యాశాఖ అధికారులు

మేడ్చల్, జనవరి 19: బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు విద్యాశాఖ ప్రత్యేక డ్రైవ్ ప్రారంభించింది. ఆరు నుంచి 17 ఏండ్లలోపు ఉన్న పిల్లలకు నిర్భంద విద్య అందించాలన్న సంకల్పంతో విద్యాశాఖ అధికారులు ఈ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మేడ్చల్ మండల పరిధిలో ఉన్న మేడ్చల్, అత్వెల్లి, పూడూర్ విద్యాశాఖ క్లస్టర్ల పరిధిలో ఈనెల 10న ప్రత్యేక డ్రైవ్‌ను ప్రారంభించారు.

మండల విద్యాధికారి రంగాచారి పర్యవేక్షణలో క్లస్టర్ రిసోర్స్ పర్సన్లు బురుగు మల్లేశ్, రమేశ్, శ్రీనివాస్, మల్లేశ్‌లు బడి బయట ఉన్న పిల్లలను గుర్తించేందుకు వివిధ గ్రామాల్లో పర్యటిస్తున్నారు. ఇటుక బట్టీలు, కోళ్ళ ఫారాలు ఇతర చోట్ల పర్యటిస్తూ బడి బయట ఉన్న బడీడు పిల్లల్ని గుర్తిస్తున్నారు. అలాగే మధ్యలో బడి మానివేసిన పిల్లల జాబితాను కూడా తీసుకొని, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ నిర్వహించి తిరిగి బడిలో చేర్పించేందుకు కృషి చేస్తున్నారు. విద్యాశాఖ జరిపిన ప్రత్యేక డ్రైవ్‌లో మునీరాబాద్, రాయిలాపూర్ ఇటుక బట్టీల్లో 8 మంది బడీడు పిల్లల్ని గుర్తించారు. అలాగే మధ్యలో బడి మానివేసి ఇంటి వద్ద ఉన్న పిల్లల్ని సైతం గుర్తించారు. వీరిలో ఇద్దరు స్థానికేతరులు కాగా మిగతా 8 మంది స్థానికులుగా గుర్తించారు. ఈ సందర్భంగా పిల్లల తల్లిదండ్రులకు ఇటుక బట్టీల యజమానులకు అధికారులు కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు.

ఇప్పటి వరకు పది మంది గుర్తింపు

పిల్లలు పనిలో పెట్టుకోవద్దు

బడీడు పిల్లలు బడిలో ఉండాలి. ఏ కారణం చేత కూడా బడి మాన్పించేందుకు వీలు లేదు. చిన్నారులతో కూలి పని, ఇంటి పనులు చేయించుకోవడం చట్టరీత్యా నేరం. తల్లిదండ్రులు పిల్లలు బంగారు భవిష్యత్ దృష్ట్యా బడిలో చేర్పించాలి. బడీడు పిల్లలను బడిలో చేర్పించేందుకు విద్యాశాఖకు తమ వంతు సహాయ సహకారాలు అందించాలి.

-రంగాచారి, ఎంఈఓ మేడ్చల్

ఘనంగా గట్టు మైసమ్మ జాతర

ఘట్‌కేసర్ గట్టు మైసమ్మ జాతరలో పాల్గొన్న మాజీ మంత్రి,ఎమ్మెల్యే మల్లారెడ్డి తదితరులు

- అమ్మవారికి బోనం సమర్పించిన మహిళలు
- మైసమ్మకు భక్తులు ప్రత్యేక పూజలు
- జారతలో పాల్గొన్న ఎమ్మెల్యే మల్లారెడ్డి

ఘట్‌కేసర్, జనవరి 19: ఘట్‌కేసర్ పట్టణానికి దక్షిణ దిక్కున గట్టుపై స్వయంభుగా వెలసి భక్తులు కోరిన కోర్కెలు తీర్చే ఇలవేల్పు దైవంగా ప్రసిద్ధి గాంచిని గట్టు మైసమ్మ జాతర ఆదివారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ జాతరలో మాజీ మంత్రి, మేడ్చల్ ఎమ్మెల్యే చామకూర మల్లారెడ్డి, స్థానిక మున్సిపల్ చైర్‌పర్సన్ పావనీజంగయ్య యాదవ్, వైస్ చైర్మన్ మాధవ రెడ్డి, బీఆర్ఎస్ మేడ్చల్ నియోజకవర్గ ఇన్‌చార్జి చామకూర భద్రారెడ్డి, మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి, సినీనటుడు పోసాని కృష్ణ మురళి, పీర్జాదిగూడ మాజీ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంద సంజీవ రెడ్డి, ఘట్‌కేసర్ బీఆర్ఎస్ అధ్యక్షుడు బండారి శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి పన్నాల కొండల్ రెడ్డి అమ్మవారికి ప్రత్యేక పూజలు జరిపారు. అమ్మవారికి డప్పు వాయిద్యాలు, శివసత్తుల పూనకాలు, పోతరాజుల విన్యాసాల మధ్య మహిళలు అమ్మవారికిబోనాలు సమర్పించారు. భక్తులు గుడారాలు ఏర్పాటు చేసుకుని బంధుమిత్రులతో కలిసి జాతరలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు వెంకట్ రెడ్డి, రమాదేవి మహిపాల్ గౌడ్, సంగీత ప్రభాకర్ రెడ్డి, బండారి ఆంజనేయులు, కొమ్ముడి అనురాధ, కడపొల్ల మల్లేష్, సహకార సంఘం డైరెక్టర్ ధర్మారెడ్డి, మాజీ డైరెక్టర్ ప్రభాకర్ రెడ్డి, నాయకులు ముత్యాలు యాదవ్, కొమ్ముడి మహిపాల్ రెడ్డి, దామోదర్ రెడ్డి, శోభారెడ్డి, భక్తులు, మహిళలు పాల్గొన్నారు.

భారీ పోలీసు బందోబస్తు

ఘట్‌కేసర్ గట్టుమైసమ్మ జాతరలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరుగకుండా భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు. మల్కాజిగిరి ఏసీపీ ఎస్ చక్రపాణి నేతృత్వంలో ఘట్‌కేసర్ ఇన్‌స్పెక్టర్ పి.పరశురాం, పోచారం ఐటీసీ ఇన్‌స్పెక్టర్ రాజు వర్మ, ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రవీందర్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. జాతర ప్రశాంతంగా జరిగేలా చర్యలు తీసుకున్నట్లు ఏసీపీచక్రపాణి తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

మేడ్చల్, జనవరి 19: మండల పరిధిలోని వివిధ ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలుగనుందని మేడ్చల్ సీపీపల్లి సెక్షన్ ఏఈ విజయ కుమార్ అన్నారు. ఈ మేరకు ఆదివారం ప్రకటన విడుదల చేశారు.33/11కేవీ కండ్లకోయ సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ కండ్లకోయ ఫీడర్‌లో మరమత్తులు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. దీంతో సోమవారం ఉదయం 11 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు రైల్వే ట్రాక్ రోడ్డు, సుతారిగూడ, మల్లారెడ్డి కళాశాలల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేస్తామన్నారు.

శామీర్‌పేటలో....

33/11కేవీ ఉద్దెమర్రి సబ్ స్టేషన్ పరిధిలోని 11కేవీ స్నేహా ఫామ్స్, 11కేవీ ఉషార్‌పల్లి, 11కేవీ కేశ్వాపూర్, 11కేవీ ఎల్ల గూడ ఫీడర్లలో మరమ్మతులు నిర్వహిస్తున్నట్లు ఏఈ రాఘవేందర్‌రావు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. దీంతో సోమవారం ఉదయం 10:30 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఉషార్‌పల్లి, బండకాడిపల్లి, ఉద్దెమర్రి, ఫౌల్ట్రీ ఫామ్స్, ఆడ్రాస్‌పల్లి, ఎల్లగూడ, కేశ్వాపూర్ గ్రామాలు, వ్యవసాయ క్షేత్రాలకు విద్యుత్ సరఫరా నిలిపి వేయడం జరుగుతుందన్నారు. ఈ విషయాన్ని గుర్తించి ప్రజలు వినియోగదారులు సహకరించాలని కోరారు.

వారాంతపు సాంస్కృతిక ప్రదర్శనల్లో భాగంగా మాదాపూర్‌లోని శిల్పారామంలో ఆదివారం కళాకారుల నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. ప్రదర్శనల్లో శర్వాని కూచిపూడి నృత్యాలయం వ్యవస్థాపకులు, గురువు డాక్టర్ భార్గవి ప్రేమ్ శిష్య బృందం ప్రదర్శించిన నృత్యరీతులు ఆకట్టుకున్నాయి. - కొండాపూర్

జాతీయస్థాయిపోటీలకు ఎంపిక

శేరిలింగంపల్లి : శేరిలింగంపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ''కీప్ సెక్యూరిటీ అలారం'' సైన్స్ ప్రాజెక్టుతో జాతీయస్థాయి పోటీలకి ఎంపికయ్యారని హెచ్ఎం శ్రీమతి శైలజ తెలిపారు. ఈ నెల 21న ఢిల్లీలో జరుగబోయే జాతీయ పోటీల్లో పాల్గొంటున్నారని పేర్కొన్నారు. లింగంపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు రాగిణి, కీర్తన, దుర్గాప్రసాద్‌తో పాటు పాఠశాల గైడ్ శ్రీకాంత్ ఢిల్లీకి వెళ్లనున్నారని తెలిపారు.

వ్యక్తి అదృశ్యం

హయత్‌నగర్, జనవరి 19: వ్యక్తి అదృశ్యమైన ఘటన హయత్‌నగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఆదివారం జరిగింది. పోలీసులు కథనం ప్రకారం...అబ్దుల్లాపూర్‌మెట్ మండలం తొర్రూర్, బాలాజీనగర్, ఫేజ్-2లో బత్తుల మహేశ్ శనివారం ఇంటి నుంచి బయటికి వెళ్లిన మహేశ్ సాయంత్రానికి తిరిగి రాలే దు. అతడి ఫోన్‌కు కుటుంబ సభ్యులు ఫోన్ చేయగా వస్తాను అని చెప్పిన అనంతరం ఫోన్ స్విచ్ఛాఫ్‌గా వచ్చింది. దీంతో ఆందోళనకు గురైన కుటుంబ సభ్యులు ఆచూకీ కోసం వెతికినా దొరకలేదు. సోదరి జ్యోతి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

విశ్వబ్రాహ్మణుల సమస్యలు పరిష్కరిస్తా

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి

మన్సూరాబాద్, జనవరి 19: ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం నూతన కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమాన్ని ఆదివారం ఎల్బీనగర్, చింతలకుంటలోని ప్రలవిగార్డెన్‌లో నిర్వహించారు. ప్రమాణ స్వీకారోత్సవానికి ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి, విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వేములవాడ మదన్మోహన్ చారి, గౌరవ అధ్యక్షుడు లాలుకోట వెంకటాచారి, ప్రధానకార్యదర్శి సొల్లేటి కృష్ణమాచారి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడిగా అందోజు శ్రీనివాసచారి, గౌరవ అధ్యక్షుడిగా నాగోజు రామాచారి, ప్రధానకార్యదర్శిగా కొండోజు వేణుగోపాలచారి, కార్యనిర్వాహక అధికారిగా పడకంటి వెంకటాచారి, కోశాధికారిగా బొల్లోజు నరసింహాచారి, ప్రచారకార్యదర్శిగా దార్ల జంగయ్యచారి, రాష్ట్ర ప్రచార కార్యదర్శిగా నియమితుడైన వెలకుర్తి చంద్రశేఖరాచారికి రంగారెడ్డి జిల్లా విశ్వ బ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షుడు పులిగిల్ల శ్రీనివాసచారి నియామక పత్రాలను అందజేయగా ముఖ్య అతిథుల సమక్షంలో నూతన కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్‌ను ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి ఆవిష్కరించారు. మధుసూదనాచారి మాట్లాడుతూ విశ్వబ్రాహ్మణుల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు.

26న మెగా వైద్యశిబిరం

కేపీహెచ్‌బీ కాలనీ, జనవరి 19 : కూకట్‌పల్లి రాందేవ్‌రావు వైద్యశాలలో గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఫ్రీ క్యాన్సర్ నిర్ధారణపై మెగా వైద్యశిబిరం నిర్వహిస్తామని వైద్యశాల సీఈవో ఎన్.యోబు, ఎండీ. కమలాకర్ ఓ ప్రకటనలో తెలిపారు. వైద్యశాల యాజమాన్యం విక్రమ్‌దేవ్‌రావు, మీరారావు, అపర్ణరావు, ప్రశాంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఈ నెల 26న ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు వైద్యశిబిరం కొనసాగుతుందన్నారు. వైద్యశిబిరంలో నోరు, రొమ్ము, మలద్వారం, గర్భాశయ ముఖద్వారం క్యాన్సర్‌తో పాటు పలు క్యాన్సర్‌లను నిర్ధారించేందుకు అవసరమైన మామోగ్రఫీ, ఎక్స్‌రే, ఎండోర్ ఐసీబీపీ లిక్విడ్ బెస్డ్ సైటాలజీ, హెచ్‌పీవీడీఎన్‌ఏ టెస్టింగ్, యుఎస్‌జీ అబ్డోమెన్ వంటి పరీక్షలు ఉచితంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. డాక్టర్లు ఛాయాదేవి, స్వరూప, శ్రీనివాసులు, ప్రమోదిని, మంజుల, ఎన్‌డీపీఎన్ శ్యామ్ పర్యవేక్షణలో పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు. వివరాలకు 888698 7866ను సంప్రదించాలని కోరారు.

BEFORE THE SOLI ARBITRATER/ ASST.REGISTRAR OF CHITS AT MAHABUBNAGAR
Arbitration case No. 294 OF 2024
Between
SHRIRAM RAGHAVENDRA CHITS PVT. LTD., ...DISPUTANT/PETITIONET
And
K.Krishna S/o.K.Rajeshwar Rao and others ...OPPONENTS
NOTICE
4. Raj Chandradebbarma,S/o Malindra Debbarma, Aged: 53 years, Occ: Head Constable, O/o South Central Railway Hospital at Lallaguda, Hydrabad R/o.H.No. 4-1-121/33, 1 Floor VST Colony, Uppal Hydrabad Dist.P.h No.9515351017. ...Opponent
Take notice that the above Arbitration case filed by the Disputant to recover the chits dues under A.P.Chit Fund Act. And Rules of 2008 against you and Others. You are avoiding the notice, hence we are publishing notice on you to appear before the Arbitrator H.No. 7-5-108/2/A, Registration office, 1st Floor, Opp: Hidustaion Petrol Bank, Venkateshwara Colony, Maha bubnagar On 25-01-2025 at 11-30 A.M. for your appearance in person or through an advoc